రుచికరం.. పౌష్టికాహారం

పాఠశాలల్లో డ్రాపౌట్ల నివారణతో పాటు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. కొరవడిన చిత్తశుద్ధి, పర్యవేక్షణ లోపం కారణంగా విద్యార్థులకు గతంలో సరైన ఆహారం అందేది కాదు. పాదయాత్రలో ఈ పరిస్థితిని గమనించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకున్నారు. జగనన్న గోరుముద్ద పేరుతో మెనూ రూపొందించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టారు. రుచికరంగా వండి పెడుతుండడంతో విద్యార్థులు ఇష్టంగా తింటున్నారు.



అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు



నవశకం
సంక్షేమ సంతకం

- పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం
- అదనంగా రాగి జావ
- విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం
- ఇష్టంగా తింటున్న బాలలు
- జగనన్న గోరు ముద్ద పథకానికి ప్రశంస

అరకులోయ టౌన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోషకాలతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని జగనన్న గోరుముద్ద పేరుతో ప్రభుత్వం అందిస్తోంది. గతంలో నాసిరకమైన వంటకాలతో అరకొరగా మధ్యాహ్న భోజనం పెట్టే వారు. దీన్ని తినేందుకు విద్యార్థులు పెద్దగా ఇష్టపడేవారు కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పరిస్థితులు మారాయి. విద్యా కమిటీ అభిప్రాయాలను సేకరించి, రోజుకో వంటకంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. రోజూ ఉపాధ్యాయులు ఆహార పదార్థాలను పరిశీలించాకే విద్యార్థులకు వడ్డిస్తున్నారు. గతంలో మెనూ పాటించేవారు కాదు. రోజూ ఒకే రకమైన కూరగాయలు, నీళ్ల సాంబారుతో మధ్యాహ్న భోజనం పెట్టేవారు. గతంలో వారానికి మూడు సార్లు కోడి గుడ్లు అందించేవారు. చాలాసార్లు అవి చెడిపోయేవి. తినేందుకు విద్యార్థులు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం వారంలో ఐదు సార్లు కోడిగుడ్లు అందిస్తున్నారు. ఏ వారంలో సరఫరా అయిన గుడ్లను అదే వారంలో ఉపయోగించేలా వాటిపై గుర్తులను వేస్తున్నారు. ఇలా ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం చేసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

గోరుముద్ద పథకం వివరాలు మండలం : అరకులోయ	
ప్రాథమిక పాఠశాలు:	135
ప్రాథమికోన్నత పాఠశాలలు:	02
ఉన్నత పాఠశాల:	01
మొత్తం పాఠశాలలు:	138
మొత్తం విద్యార్థులు:	5,328
వంట ఏజెన్సీలు:	138

జగనన్న గోరుముద్ద మెనూ	
సోమవారం:	హాట్ పొంగల్, ఉడికించిన గుడ్డు
మంగళవారం:	పులిహోర, టమాటా పప్పు, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు, రాగిజావ
బుధవారం:	వెజిటబుల్ బిర్యానీ, ఆలూ కుర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కీ
గురువారం:	నిమ్మకాయ పులిహోర, ఉడికించిన గుడ్డు, రాగిజావ
శుక్రవారం:	ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కీ
శనివారం:	తీపి పొంగల్, పప్పు, రసం, రాగిజావ

రుచికరంగా భోజనం



గతంలో పాఠశాలకు ఇంటి నుంచి బాక్సు తెచ్చుకునేదానిని. జగనన్న గోరుముద్ద పథకం ప్రవేశ పెట్టిన తరువాత రుచికరమైన భోజనం పాఠశాలలో పెడుతున్నారు. ప్రతి రోజు స్కూల్ వద్దే భోజనం చేస్తున్నాను. వేర్వేరు వంటకాలు చేసి వడ్డిస్తుండడంతో అందరం స్కూల్‌లోనే భోజనం చేస్తున్నాం. అమ్మా, నాన్నలు కూడా చాలా ఆనందంగా బడికి పంపుతున్నారు.

–ఎస్‌కే. తస్లిన్, 10వ తరగతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అరకులోయ

టైం ప్రకారం భోజనం



మా పాఠశాలలో చదువుతో పాటు మంచి భోజనం అందిస్తున్నారు. టైం ప్రకారం భోజనం పెడుతున్నారు. గతంలో కంటే మెనూలో మార్పులు చేశారు. శనివారం మినహా మిగిలిన ఐదు రోజులు ఉడికించిన కోడి గుడ్డుతోపాటు ప్రతి రోజు వేర్వేరు కూరగాయలతో భోజనం వండి వడ్డిస్తున్నారు. మాలాంటి పేద విద్యార్థుల చదువుకు ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటాం.

– కొర్రా కార్తిక్, 9వ తరగతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అరకులోయ.

ప్రతి రోజు పర్యవేక్షణ



పాఠశాలలో మధ్యాభోజనం నిర్వాహకులు వండి వడ్డించే వంటకాలను పర్యవేక్షిస్తున్నాం. ప్రతి రోజు మెనూ ప్రకారం పెట్టాలి. మా పాఠశాలలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 398 మంది విద్యార్థులు చదువుతున్నారు. రోజూ అందరికీ నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం డ్రాపౌట్స్ తగ్గాయి. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషంగా పిల్లలకు బడికి పంపిస్తున్నారు.

– టి.మోహనరావు, హెచ్ఎం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అరకులోయ

క్లుప్తంగా

పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌కు సన్మానం



సూరిబాబును సన్మానిస్తున్న చిరు వ్యాపారులు

కొయ్యూరు: చిరు వ్యాపారులకు నర్సీపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయించిన స్థానిక పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ సుమర్ల సూరిబాబును బుధవారం సన్మానించారు. ఐదు గ్రూపులకు చెందిన 25 మంది వ్యాపారులకు రూ.20 వేల చొప్పున రుణం మంజూరైంది. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవతో రుణాలు మంజూరైనట్టు చెప్పారు.

జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి

ఎటపాక: కూనవరంలో ఈనెల 17న జరుగనున్న ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్సా సత్తిబాబు కోరారు. లక్ష్మీపురం, ఏడుగురాళ్లపల్లి పీహెచ్‌సీల్లో బుధవారం ఉద్యోగులతో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న సభలకు హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో సలహాదారు మడివి నెహ్రూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌పురం: ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న కూనవరంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరు కావాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.జోగారావు కోరారు. రేఖపల్లిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల గురించి సభలో చర్చించనున్నట్టు చెప్పారు.

ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలపై వినతి



వై.రామవరంలో ఈవోపీఆర్‌డీ శివకుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న లైన్‌మెన్లు

వై.రామవరం: మండలంలోని గ్రామ సచివాలయాల ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఈవోపీఆర్‌డీ డి.శివకుమార్‌కు లైన్‌మెన్లు వినతిపత్రం అందజేశారు. తమకు సచివాలయ ఉద్యోగుల్లాగానే ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని, జీపీఎఫ్ అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు విద్యుత్ లైన్‌మెన్లు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

కొయ్యూరు: కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ఎస్ఐ రాజారావు తెలిపారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థులకు ఆయన బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. ఎస్‌వో పరిమళ తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు



శంకుస్థాపన చేస్తున్న జగబంధు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలోనే గిరిజన పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు తెలిపారు. జోలాపుట్టులోని బాలికల ఆశ్రమ పాఠశాలలో రూ.25 లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి, సర్పంచ్‌లు నీలకంఠం, రమేష్, గంగాధర్, ఎంపీటీసీ కమల, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, హెచ్ఎం నిర్మల, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సమ్మేళనం



వై.రామవరంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న భక్తులు

వై.రామవరం: స్థానిక రామాలయం వద్ద బుధవారం సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు మాట్లాడుతూ గిరిజన సంప్రదాయాలు అంతరించి పోకుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. సంప్రదాయాలు, ఆచారాలను తూచా తప్పకుండా పాటించడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో హిందూధర్మాన్ని పరిరక్షించుకోవాలని, జైభారత్ నినాదాలతో శోభా యాత్ర నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన జరిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పల్లాల బాలిరెడ్డి, సమరసత సేవా ఫౌండేషన్ రెండు జిల్లాల ప్రచారక్ జగన్నాథ్, మండల ధర్మ ప్రచారక్ ముర్ల సూరి బాబు, కన్వీనర్ నాగేశ్వరరావు, డివిజన్ ప్రముఖ్ సీహెచ్ విశ్వనాథ్, గ్రామపెద్దలు గుడ్ల త్రిమూర్తులు, పల్లాల పండురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు చెన్నుపాటి లక్ష్మయ్య



మాట్లాడుతున్న యూటీఎఫ్ నాయకుడు కృష్ణ

గంగవరం: ఉపాధ్యాయులకు ఆదర్శనీయుడు చెన్నుపాటి లక్ష్మయ్య అని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కృష్ణ అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి కార్యక్రమాన్ని యూటీఎఫ్ గంగవరం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలన్నీ చెన్నుపాటి లక్ష్మయ్య ఆనాడు సాధించిన విజయం ఫలాలేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్ రాంబాబు దొర, సహాధ్యక్షులు కె.బుజ్జి దొర ,మహిళా కన్వీనర్ విజయలక్ష్మి , జిల్లా కౌన్సిలర్ కారం లక్ష్మి, మహిళా కార్యదర్శి మడకం లావణ్య కుసుమకుమారి, కె.లావణ్య, బి.రాంబాబు దొర తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం ప్రారంభం



కుళాయిని ప్రారంభిస్తున్న మాలన్న, అప్పలరాజు

జి.మాడుగుల: మండలంలోని బొయితిలి పంచాయతీ గొందిపల్లిలో నిర్మించిన తాగునీటి పథకాన్ని బుధవారం బొయితిలి సర్పంచ్ మాలన్న, ఎంపీటీసీ అప్పలరాజు ప్రారంభించారు. గ్రామంలో ప్రజల వినతి మేరకు జల్‌జీవన్ పథకం కింద రూ.7.5 లక్షల వ్యయంతో ఈ పథకాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బ్రహ్మలింగం, వార్డు మెంబర్ శారదమ్మ, గ్రామ పెద్దలు పండన్న, బొజ్జయ్య, టి.శ్రీను పాల్గొన్నారు.

16, 17వ తేదీల్లో దుర్గామల్లేశ్వర స్వామివారి రథయాత్ర

రాజవొమ్మంగి: విజయవాడ ఇంద్రకీలాద్రి నుంచి వచ్చిన దుర్గామల్లేశ్వరస్వామి వారి రథ యాత్ర ఈనెల 16, 17 తేదీల్లో అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో కొనసాగుతుందని జడ్డంగి గురు భవాని తోట సూరిబాబు తెలిపారు. ఈ రథయాత్ర 16న అడ్డతీగల మండలం పాపంపేట, ఎల్లవరం, తిమ్మాపురం, జె. అన్నవరం మీదుగా వైకుంఠపురం చేరుకుంటుందన్నారు. మండలంలోని బోర్నగూడెం, ఉర్లాకులపాడు, చెరకుంపాలెం, జడ్డంగి, రేవటిపాలెం, దోనెలపాలెం, వెలగలపాలెం గ్రామాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు. 17వ తేదీన జడ్డంగి నుంచి ఏబీ కాలనీ, కొమరాపురం, లోదొడ్డి, పాకవెల్తి వరకు రథయాత్ర నిర్వహిస్తారని చెప్పారు.

ఆధార్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోండి



ఆధార్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న గణబాబు

చింతపల్లిరూరల్: ఆధార్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి గణబాబు అన్నారు. ముల్లిమెట్టలో ఏర్పాటుచేసిన ఆధార్‌సెంటర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. గొందిపాకలు ఎంపీటీసీ లోవరా, కన్వీనర్ బేన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పోలిపాడ్యమి



తులసి కోట వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళ

రాజవొమ్మంగి : పోలి పాడ్యమిని బుధవారం ప్రతి ఇంట భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దీపాలు వెలిగించి, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

- గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు



కుమడలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



వంట్లమామిడిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న సీదరి రాంబాబు



సుంకరమెట్టలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎంపీపీ ఉషారాణి

పాడేరు రూరల్ /అరకులోయ రూరల్/ముంచంగిపుట్టు/హుకుంపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు. పలు గ్రామాల్లో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులు, పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

◆ పాడేరు మండలం శివారు వంట్లమామిడి గ్రామ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు వంతాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

◆ అరకులోయ మండలం సుంకరమెట్ట సచివాలయంలో ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కిల్లో రామన్న, సుమంజల్లి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు సుమిత్ర, మండల కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్, సచివాలయం కన్వీనర్లు రాధ,గణేష్, వైస్ సర్పంచ్‌లు ఆశాలత, రామచందర్, పార్టీ నాయకులు తిరుపతి, నర్సింగ్, ప్రసాద్, గాసీ, సమర్థి రఘునాథ్, ఆనంద్, ఆశోక్‌కుమార్, బుచ్చన్న, రామరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ ముంచంగిపుట్టు మండలం కుమడ పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, వైఎస్సార్‌సీపీ మండల నేతలు కొండలరావు, తిరుపతి, పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ హుకుంపేట మండలం తాడిపుట్టు పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే, పల్లెకుపోదాం కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొండలరావు, ఈవోపీ ఈఆర్డీ అప్పలరాజు, ఎంపీటీసీ కిలగడ సింహాచలం, సర్పంచ్ సత్యవతి, నాయకులు మురళి, చిన్నేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు విజయ,కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



తాడిపుట్టులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం

విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ



విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

అనంతగిరి:లుంగుపర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 52 మంది విద్యార్థులకు స్వంతన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వెటర్లు, నోట్‌పుస్తకాలు, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సన్యాసిరావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు సాయం చేయడంలో స్వంతన చేయూత ఫౌండేషన్ సేవలు అభినందనీయన్నారు. హెచ్ఎంలు శెట్టి మహేశ్వరి, పట్టాసి ప్రసాద్, ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు, ప్రసాదరావు, కృష్ణారావు, సంస్థ ప్రతినిధులు సుధారాణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

చింతపల్లిరూరల్: స్థానిక బాలసదనంలో 54 మంది విద్యార్థులకు బుధవారం చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్క పూట భోజనం,స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు డి.రమణ మాట్లాడుతూ గతంలో చింతపల్లి ఆస్పత్రిలో కాంపౌండర్‌గా విధులు నిర్వహించిన పూర్ణపాత్రో వర్ధంతి సందర్భంగా వారి సతీమణి ధర్మవతి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. పూర్ణపాత్రో కుమారుడు సిద్ధార్థ ,కుమార్తె శైలజ, ట్రస్ట్ సభ్యులు సాగిన జగన్,బిలాస్కర్,శివ,ఇస్మైల్ పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడులు

సీలేరు: స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఇరుముడుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాలతో అర్చకులు దామోదరం, గురుస్వాములు భవాని శంకర్ ,కాశీ, గోవింద్ తదితరులు అభిషేకాలు నిర్వహించి, ఇరుముడులు కట్టారు. అనంతరం మాలధారణ చేసిన అయ్యప్ప శబరిమలకు బయలుదేరారు.

అంగన్‌వాడీ కేంద్రం భవనం ప్రారంభం



టిటింగ్‌వలసలో అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని ప్రారంభిస్తున్న రాజుబాబు, రేగం మత్స్యలింగం

హుకుంపేట: మండలంలోని రంగశీల పంచాయతీ టిటింగ్‌వలసలో ఎస్‌సీఏ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని స్థానిక ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు–నేడు పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు ప్రభుత్వం మరమ్మతులు చేయిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణిదేవి, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈఈ ధ్రువకుమార్, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు గంజాయి సుశీల, సర్పంచ్‌లు తాంగుల ముత్యాలమ్మ, త్రినాథ్, నాయకులు మోహన్‌దాస్, దామోదరం తదితరులు పాల్గొన్నారు.